జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

గురువారం | 18-9-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 458 పేజీలు: 4 వెల : రూ.7





# పెట్రోల్.. కల్తీ

* రంగు మారుతున్న పెట్రోల్, డీజిల్ * బంకుల్లో అందుబాటులో ఉంచని ఫిల్టర్ పేపర్లు * రీడింగ్ చూపిస్తున్నా.. లెక్కలు తగ్గుతున్నాయి * వినియోగదారులను బురిడీ కొట్టిస్తున్న బంకుల నిర్వాహకులు * మరమ్మతులకు గురవుతున్న వాహనాలు * బంకు నిర్వాహకులను నిలదీస్తే దాడులు * ఫిర్యాదు చేస్తే తప్ప తనిఖీ చేయని అధికారులు * ఇకనైనా విజిలెన్స్ అధికారులు దృష్టి సారించాలంటున్న వాహన చోదకులు

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 17 (వార్త):** జిల్లాలో రోజురోజుకూ పెట్రోల్ బంకులు పెరుగుతున్నాయి. బంకులు పెరుగుతున్న కొద్దీ పెట్రోల్, డీజిల్ నాణ్యతలో తేడాలు కనిపిస్తున్నాయి. వినియోగదారులు వాహనాల్లో కొట్టించుకునే పెట్రోల్, డీజిల్‌లో భారీగా తేడాలు వస్తున్నాయి. పెట్రోల్, డీజిల్ పోయిస్తున్నప్పుడు మీటర్ రీడింగ్ మాత్రం కరెక్ట్‌గానే చూపిస్తుంది.. కానీ లెక్కలు తగ్గుతున్నాయి. రీడింగ్ చూపించే మిషన్‌లలో అడ్జస్ట్మెంట్లు చేసి భారీ ఎత్తున వినియోగదారుల నగదు కొల్లగొడుతున్నారు. పెట్రోల్‌లో నాణ్యత తగ్గడం, కల్తీ జరుగుతుండడంతో వాహనాలు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్ప పెట్రోల్ బంకులను తనిఖీ చేసే నాథుడే లేడు. వినియోగదారుల రక్షణ చట్టం 1986 ప్రకారం ప్రతి పెట్రోల్ పంపులో పెట్రోల్ కల్తీ చేయబడిందో లేదో తెలుసుకోవడానికి ఫిల్టర్ పేపర్లు ఉంచాల్సివున్నా అవి ఎక్కడ కూడా ఉంచిన దాఖలాలు లేవు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల సామాన్యులకు పెను భారంగా మారాయి. భారీగా పెరిగిన ధరలతో చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. ధరలతో ఒకవైపు జేబులు గుల్ల చేసుకుంటుంటే.. మరోవైపు కొన్ని పెట్రోల్ బంకుల వాళ్లు చేసే మోసాలకు కూడా బలవుతున్నారు.

## బోరుభద్ర పెట్రోల్ బంక్‌లో కల్తీ

**సంతబొమ్మాళి:** బోరుభద్ర పెట్రోల్ బంక్‌లో పెట్రోల్ కల్తీ అయిందని గొదలాం గ్రామానికి చెందిన పాలిన శ్రీనివాసరావు ఆరోపించారు. ఈనెల 14వ తేదీన బోరుభద్ర పెట్రోల్ బంక్‌లో 100 రూపాయలు పెట్రోల్‌ను తన ద్విచక్ర వాహనంలో శ్రీనివాసరావు వేయించారు. అక్కడినుంచి వెళ్లి తన ఇంటి వద్ద ద్విచక్ర వాహనాన్ని ఉంచి వ్యవసాయ పనులకు వెళ్లిపోయారు. రెండు రోజులపాటు వ్యవసాయ పనులు పూర్తయిన తర్వాత ఈ నెల 16వ తేదీన క్యాంప్ వెళ్లడానికి తన ద్విచక్ర వాహనాన్ని స్టార్ట్ చేశారు. చాలాసేపు ప్రయత్నించిన స్టార్ట్ కాలేదు. దీంతో బుధవారం తన ద్విచక్ర వాహనాన్ని మెకానిక్ షాప్‌కి తీసుకొని వెళ్లాడు. ట్యాంక్‌లో పెట్రోల్ తో పాటు నీరు ఉందని అందుకే స్టార్ట్ కాలేదని బైక్ మెకానిక్ చెప్పారు. దీంతో ట్యాంకులో ఉన్న పెట్రోల్‌ను ఒక బాటిల్‌లో తోడి బంకు వద్దకు వెళ్లి చూపించి, అక్కడి సిబ్బందిని నిలదీశాడు. దీంతో పెట్రోల్ బంక్ యజమాని అతనిపై దురుసుగా సమాధానం ఇవ్వడంతో బాధితులు శ్రీనివాసరావు తాసిల్దార్ హేమ సుందర్ రావుకు పెట్రోల్ కల్తీపై ఫిర్యాదు చేశారు. ఇలాంటి ఘటనలు జిల్లాలో పలుచోట్ల జరుగుతునే ఉన్నాయి. ఇకనైనా విజిలెన్స్ అధికారులు స్పందించి బంకుల్లో పెట్రోలు నాణ్యతను తనిఖీ చేసి న్యాయం జరిగేలా చూడాలని పలువురు వాహనచోదకులు కోరుతున్నారు.





# ఎస్సీలు అంటే.. వైసీపీకి స్టాండర్డ్ కాస్టు

* పార్టీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ * మీ అందరి కృషితో వైసీపీ మళ్లీ బలపడుతుంది * అక్రమ కేసులకు భయపడేది లేదు * చంద్రబాబు మీడియాను మేనేజ్ చేస్తున్నారు * మనం సోషల్ మీడియాను వాడుకుందాం * నిజాలు నిర్భయంగా చెబుదాం * మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు * సుధాకర్ బాబు సారధ్యంలో శ్రీకాకుళం జిల్లా ఎస్సీ సెల్ విస్తృత స్థాయి సమావేశం




**శ్రీకాకుళం, సెప్టెంబర్ 17 (వార్త):** ఎస్సీలు అంటే వైసీపీకి స్టాండర్డ్ కాస్ట్ అని, పార్టీకి వచ్చిన ఓట్లలో ఎస్సీలవే అధికంగా ఉన్నాయని పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహనరెడ్డి స్వయంగా చెప్పారని మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. వైసీపీ శ్రీకాకుళం జిల్లా ఎస్సీ సెల్ విస్తృతస్థాయి సమావేశంలో బుధవారం ఆయన మాట్లాడారు. పార్టీకి కంచుకోటలా ఎస్సీ, ఎస్టీ, బీసీలు వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలను తన వారిగా చెప్పుకొని వారికి జగన్మోహన్‌రెడ్డి సాధ్యమైనంత మేలు చేశారని తెలిపారు. ఎస్సీలపై దాడులు, మహిళలపై అత్యాచారాలు పెరిగిపోతున్నా కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న టీజేఆర్ సుధాకర్ బాబు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో ఇవాళ రాజ్యాంగబద్ధంగా పాలన జరగడం లేదన్నారు. పాలన అందరికీ అందాలి, సంపద అందరికీ అందాలనే ఉద్దేశంతో వైయస్ జగన్ మోహన్ రెడ్డి గత ఐదేళ్లు పరిపాలించారని చెప్పారు. లక్ష కోట్లు ఒక రాజధానికి పెడితే మిగిలిన ప్రజలు ఏం కావాలి, మళ్లీ వచ్చిన ప్రభుత్వాలు ఆ లక్ష కోట్లు అప్పు తీర్చే పనిలో ఉండాలా? అంటూ ప్రశ్నించారు. మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ నాయకుడికి ప్రత్యేక బాధ్యత ఉంటుందని, మీ అందరూ నాయకులుగా ఎదగాలని పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీలో కష్టపడే ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. కష్టపడేతత్వం, చిత్తశుద్ధితో పని చేస్తే అవకాశాలు తప్పక వస్తాయన్నారు. మీ అందరి బలంతో వైసీపీ తిరుగులేని శక్తిగా మారుతుందని, పార్టీలో ఆయా బాధ్యత తీసుకున్న వారు క్రమశిక్షణతో మెలగాలన్నారు. ప్రతి పక్షంలో ఉన్ననాడే సంపూర్ణ నాయకుడుగా ఎదిగే అవకాశం ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో తెలుగు దేశం, బీజేపీ, జనసేన పార్టీలు కూటమిగా ఏర్పడి అధికారంలోకి వచ్చాయని, అయితే ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం మాత్రమే అధికారాన్ని చలాయిస్తుందని ధర్మాన ప్రసాదరావు విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం లేదని, తెలుగు దేశం ప్రభుత్వమే నడుస్తుందన్నారు. పాలనలో బీజేపీ, జనసేన, పాత్ర ఏమి లేదన్నారు. కేవలం టీడీపీ వారు మాత్రమే కూటమి ప్రభుత్వం అంటారని, చేసిన పాపాలు ఇతర పార్టీలపై వేయాలనే ధోరణితో వ్యవహరిస్తున్నారని చెప్పారు. రెడ్‌బుక్ పేరుతో వేరొక రాజ్యాంగాన్ని రూపొందించుకొని వైసీపీ నేతలను వేధించడమే పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. ఇలాంటి సమయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మనకు మంచి నాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి రూపంలో అండగా ఉన్నారని భరోసా కల్పించారు. వైసీపీ సమాజంలో ఉండే అట్టడగు వర్గాలు, రైతులు, కార్మికుల ప్రయోజనాల కోసం పని చేస్తుందని ధర్మాన స్పష్టం చేశారు. అమరావతి రాజధాని ప్రాంతం చిన్న వర్షానికే చెరువులను తలపిస్తోందని మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు విమర్శించారు. చిన్న పాటి రాజధాని చెరువు అయితే, అది కనిపించకూడదని చంద్రబాబు ప్రభుత్వం మీడియాను మేనేజ్ చేస్తుందని మండిపడ్డారు. ఇలాంటివి బయటి ప్రపంచానికి తెలియాలంటే సోషల్ మీడియా ద్వారానే సాధ్యమన్నారు. ఈ ప్రభుత్వం పెట్టే అక్రమ కేసులకు భయపడాల్సిన అవసరం లేదని, నిజాన్ని నిర్భయంగా వెలికి తీయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, మాజీ ఎమ్మెల్యేలు రెడ్డి శాంతి, గొర్లె కిరణ్ కుమార్, ఆమదాలవలస సమన్వయకర్త చింతాడ రవికుమార్, ఎస్సీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకరావు, రాష్ట్రఎస్సీ సెల్ ఉప అధ్యక్షులు శిరము శెట్టి పూర్ణచంద్రరావు, రాష్ట్ర కార్యదర్శి



కరిమి రాజేశ్వరరావు, రాష్ట్ర యూత్ ఉప అధ్యక్షులు మెంటాడ స్వరూప్, రాష్ట్ర కాపు కుల విభాగ అధ్యక్షులు మామిడి శ్రీకాంత్, రాష్ట్ర వెలమ కుల విభాగ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, రాష్ట్ర కళింగ వైశ్య విభాగ అధ్యక్షులు అందవరపు సూరిబాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శ్యామ్యులు, పొన్నాడ రుషి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ముంజేటి కృష్ణారావు, సీనియర్ నాయకులు వాసుముల్ల దేవుడుబాబు, ఎస్సీ సెల్ జిల్లా ఉప అధ్యక్షులు సతివాడ రామినాయుడు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు కొదమళ్ల వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## పిఎంఏవై (యు) అంగీకర్ బ్రోచర్ ఆవిష్కరణ



**పలాస, సెప్టెంబరు 17(వార్త):** పిఎంఏవై (యు) అంగీకర్ బ్రోచర్‌ను పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు బుధవారం పలాస మున్సిపల్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలలో ఇల్లు లేని పేదవారికి సొంత ఇల్లు కోసం పిఎంఏవై (యు) పట్టణ ప్రాంతాల్లో 2.0 సెంట్లు భూమిని కేటాయిస్తున్నామన్నారు. దీని కింద గతంలో వివిధ దశలలో ఆగిపోయిన ఇళ్లను పూర్తిచేసి గృహప్రవేశం చేయాలని కోరారు. గతంలో ఆగిపోయిన బిల్లులను కూడా జారీ చేస్తామన్నారు. ప్రధానమంత్రి సూర్యఘర్ ఉపయోగించి విద్యుత్ సౌకర్యం పొందాలని అన్నారు. సొంత ఇల్లు లేని వారికి ప్రభుత్వం వారు ఇల్లు ఇచ్చి పేదవాడి సొంత ఇంటి కల పిఎంఏవై (యు)ద్వారా నెరవేర్చుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడ్కో, మెప్మా, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి సమస్య అధికారుల దృష్టికి తీసుకెళ్లండి

**-కర్మయోగి ద్వారా గిరిజన గ్రామాల అభివృద్ధి**


**-కేంద్ర పరిశీలకులు రాహుల్ పురాణ**





**మెళియాపుట్టి, సెప్టెంబరు 17(వార్త):** మారు మూల గిరిజన గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను గ్రామానికి సందర్శించే అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లాలని కేంద్ర పరిశీలకులు రాహుల్ పురాణ అన్నారు. బందపల్లి గ్రామంలో బుధవారం నాడు పర్యటించి, గ్రామంలోనున్న ప్రజలతో జరిగిన కర్మయోగి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర్మయోగి అనే కార్యక్రమం ఎందుకు నిర్వహించబడుతోంది, దానికి సంబంధించి గిరిజన గ్రామాలకు ప్రజలకు ఎటువంటి లాభాలు ఉంటాయో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కర్మయోగి కార్యక్రమం ద్వారా 500 కుటుంబలు నివసిస్తున్న ప్రతి గిరిజన గ్రామాన్నీ అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని కేంద్ర పరిశీలకులు రాహుల్ పురాణ తెలిపారు. కర్మయోగి కార్యక్రమం ద్వారా ఐదు రోజులపాటు గ్రామంలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి గిరిజన ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుంటారని, మీ మీ గ్రామాలలో ఉన్న ప్రతి సమస్య అధికారుల దృష్టిలోకి తీసుకొని వెళ్లాలని అనేక అంశాలను తెలియజేశారు. సీతంపేట ఐసిడిఏ ఏపీవో చిన్నబాబు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా 11 వేల గిరిజన గ్రామాలలో 34 గిరిజన గ్రామాలను ఎంపిక చేసి ఈ కర్మయోగి కార్యక్రమాన్ని ఆయా గ్రామాలలో నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతకుముందు కేంద్ర పరిశీలకులు రానా, సీతంపేట ఐటిడిఏ ఏపీవో చినబాబు కలిసి గ్రామాల్లోని రహదారులు, గృహ నిర్మాణము తదితర వాటిని పరిశీలన చేసి వారితో మాట్లాడి గ్రామాలలో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పరిశీలక బృంద సభ్యులు తోపాటు జడ్పిటిసి సభ్యులు గూడ ఎండయ్య, మాజీ మండల ఉపాధ్యక్షులు బైరిసింగి దినకర్, తహసిల్దార్ బి. పాపారావు, ఎంఈఓ ఎస్ దేవేంద్రరావు, డిప్యూటీ ఎంపీడీవో తారకేశ్వరి, హౌసింగ్ ఏఈ గణేష్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఆనంద్, ఏపీఓ రవి, ఏపిఎం త్రినాధమ్మ, తోపాటు సర్పంచ్ బెజ్జి సరోజిని, వివిధ శాఖ అధికారులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా నుంచి జనసేన పార్టీలోకి భారీగా చేరికలు



**వీరఘట్టం, సెప్టెంబరు 17(వార్త):** గడగమ్మ, కిమ్మి గ్రామపంచాయతీల నుండి వైకాపా పార్టీ నుండి జనసేన పార్టీలోకి భారీ చేరికలు జరిగాయి. బుధవారం వీరందరికీ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ క్యాంప్ ఆఫీసులో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గడగమ్మ గ్రామ పంచాయతీ నుండి వైస్ ప్రెసిడెంట్ మరియు ఇద్దరు వార్డు మెంబర్లతో సహా 30 కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు .అలాగే కిమ్మి గ్రామ పంచాయతీ నుండి ఇద్దరు వార్డు మెంబర్లతో సహా 25 కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. మొత్తం ఈ రెండు గ్రామాల నుండి 250 మంది జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ "విధివిధానాలు నచ్చి" , ""సంక్షేమ పథకాలు మెచ్చి ఎమ్మెల్యే జయకృష్ణ ఈ 14 నెలల కాలంలో నియోజకవర్గంలో లో చేసిన అభివృద్ధి పథకాలకు ఆకర్షితులమై జనసేన పార్టీలో స్వచ్ఛందంగా చేరినట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్, వీరఘట్టం టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, బళ్లా హరిబాబు, తూముల రమేష్, నీటి సంఘం అధ్యక్షులు చింత ఉమామహేశ్వరరావు, ఉదయాన మన్మధరావు, రామకృష్ణ, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పూడివలస గ్రామ దేవతల ఆలయాల సేవా సొసైటీ ఎన్నిక

**- అధ్యక్షుడిగా చిగిలిపల్లి రాంబాబు**

**-ఉపాధ్యక్షునిగా కోరాడ అప్పారావు**

**-కార్యదర్శిగా చిగిలిపల్లి రామారావు**



**ఎచ్చెర్ల, సెప్టెంబరు 17(వార్త):** శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండల పరిధిలోని పూడివలస గ్రామంలో శ్రీ ఆసిరితల్లి, నీలమ్మతల్లి గ్రామదేవతల ఆలయాల సేవా సొసైటీ కార్యవర్గ ఎన్నికైంది. బుధవారం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఈ మేరకు ఏకగ్రీవముగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నిరంతరం గ్రామ శ్రేయస్సును కాంక్షించే కొందరు ముఖ్యులకు కీలక స్థానాలను కట్టబెట్టారు. ఆలయాల సేవా సొసైటీ శాశ్వత గౌరవాధ్యక్షులుగా తంగి హరినారాయణ, అధ్యక్షుడిగా చిగిలిపల్లి రాంబాబు మాస్టారు, ఉపాధ్యాక్షునిగా కోరాడ అప్పారావు, కార్యదర్శిగా చిగిలిపల్లి రామారావును ఎన్నుకున్నారు. గ్రామ అభివృద్ధితోపాటు ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటామని నూతన కమిటీ పాలకులు పేర్కొన్నారు.

**నూతన కార్యవర్గం ఇదే:**

అధ్యక్షుడిగా చిగిలిపల్లి రాంబాబు, ఉపాధ్యాక్షునిగా కోరాడ అప్పారావు, కార్యదర్శిగా చిగిలిపల్లి రామారావు, సంయుక్త కార్యదర్శిగా గొలివి రమణ, కోశాధికారిగా తంగి రాజారావు, కార్యవర్గ సభ్యులుగా నేటింటి సోములు, పొట్నూరు గోవిందరాజులు, కంచి అప్పన్న, లండ రామారావు, చిగిలిపల్లి అప్పలరాజు, గొలివి శ్రీరాములు, అంపోలు నీలయ్య, చిగిలిపల్లి రాము, జరుగుళ్ల పాపారావు, పిరిడి సన్యాసిరావు, గొలివి కుమార్, రాకోటి సూర్యనారాయణలను గ్రామ సభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఆదిత్య కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




**మందస, సెప్టెంబరు 17(వార్త):** ఎన్ఎస్ఎస్ డే సందర్భంగా బాలిగాం వద్ద గల ఆదిత్య కళాశాలలో బుధవారం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఆ కళాశాల వలంటీర్లు హరిపురం గవర్నమెంట్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలకు సంబంధించిన విద్యార్థులు సుమారు 25 ప్యాకెట్ల రక్తాన్ని సేకరించారు. రక్తదానం ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించారు. రక్తాన్ని దానం చేయడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి మనం ప్రాణం పోసినట్లేనని కళాశాల ప్రిన్సిపల్స్, ఎన్ఎస్ఎస్ పీఓలు తెలిపారు. రక్తదానం చేసిన వాలంటీర్లకు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓలు సనపల మన్మధరావు, కళాశాల ప్రిన్సిపల్ బొంగి ప్రవీణ్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.




## 'స్త్రీ శక్తి పథకంతో జీవనభృతి కోల్పోయాం'

**నరసన్నపేట, సెప్టెంబరు 17(వార్త):** నరసన్నపేటలో ఆటో యూనియన్స్ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా జరిగింది. స్త్రీ శక్తి పథకంతో జీవన భృతి కోల్పోయామని, తమకు రూ.30 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. నరసన్నపేట పట్టణంలో ఆటో స్టాండ్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పోలీసులు నిరసన అడ్డుకోవడం సరికాదని, డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. నరసన్నపేటలోని ఆటో స్టాండ్ల డ్రైవర్లు ఈ నిరసనలో పాల్గొన్నారు.

## ఆటో బోల్తా..ముగ్గురికి గాయాలు



**నరసన్నపేట, సెప్టెంబరు 17(వార్త):** నరసన్నపేటలోని దేశవానిపేటలో ఆటో బోల్తా పడి ముగ్గురు గాయపడ్డారు. చీడివలస నుంచి పోలాకి వెళ్తుండగా ప్రమాదం సంభవించింది. ఆటో డ్రైవర్తో సహా నలుగురు వ్యక్తులు ప్రయాణిస్తున్నారు. ఆటో వెనుక బరువైన ఒక చెక్క బడ్డీ తీసుకువెళుతుండగా ఆటో తిరగబడినట్లు స్థానికులు తెలిపారు. గాయపడ్డ వారిని శ్రీకాకుళం రిమ్స్కు తరలించారు. మరిన్ని వివరాలు తెలియవలసి ఉంది.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నేత రాజులు మృతి



**మందస, సెప్టెంబరు 17(వార్త):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతాడ రాజులు మృతి చెందారు. మందస మండలంలోని పితాతొలి గ్రామానికి చెందిన రాజులు పీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి స్వర్గీయ మజ్జి తులసీదాసుతో పాటు ఆయన కుమార్తె మజ్జి శారదలకు అనుచరునిగా పనిచేశారు. పార్టీలో నమ్మకస్తునిగా ఉంటూ మంచి సేవలందించారు. రాజులు మరణించిన సమాచారం తెలుసుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయను మృతదేహంపై పార్టీ కండువా కప్పి ఘనంగా నివాళులు అర్పించారు. రాజులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ అంతరాయం

**కోటబొమ్మాళి, సెప్టెంబరు 17(వార్త):** కోటబొమ్మాళి సబ్ స్టేషన్‌లో మరమత్తులు నిమిత్తం శుక్రవారం ఉదయం 8 గంటలనుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయటం జరుగుతుందని విద్యుత్ శాఖ ఈఈ నరసింహాకుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో సబ్ స్టేషన్ పరిధిలోని కోటబొమ్మాళి, కొత్తపేట, కిష్టుపురం, నీలంపేట, తాటిపర్తి, మహాసాహెబ్‌పేట, పట్టుపురం, చీపుర్లపాడు, అక్కయ్యవలస, జీయన్నపేట, తర్లిపేట, కన్నేవలస, జర్జంగి, కస్తూరిపాడు, దుప్పలపాడు తదితర గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని విద్యుత్ వినియోగదారులంతా సహకరించాలని ఆయన కోరారు.

## 562 పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

**కోటబొమ్మాళి, సెప్టెంబరు 17(వార్త):** రాష్ట్ర వ్యాప్తంగా గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమం భాగంగా ఉచిత టీకాల పంపిణీ ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 15 వరకు కొనసాగనుంది. ఈ నేపథ్యంలో టెక్కలి ఉపసంచాలకులు డా. చందక నరసింహులు పర్యవేక్షణలో, కోటబొమ్మాళి మండలంలోని చౌదరి కొత్తూరు గ్రామంలో ప్రత్యేకంగా టీకాల కార్యక్రమం నిర్వహించారు.పశువైద్యాధికారులు డా. లఖినేని కిరణ్ కుమార్, డా. మెండ ప్రజ్ఞ చైతన్య ఆధ్వర్యంలో చౌదరి కొత్తూరు, హరిశ్చంద్రపురం, దంత, వెంకన్నపేట, బడ్డిపేట, చలమయ్యపేట గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ సిబ్బంది సక్రియంగా పాల్గొని 562 పశువులకు ఉచిత టీకాలు వేశారు.



జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక

శ్రీకాకుళం

## తల్లి పేరు మీద మొక్కలు నాటాలి

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 17(వార్త):** తల్లి పేరు మీద ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలని జ్ఞానభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ సెక్రటరీ సీఈవో జోహార్ ఖాన్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ జన్మదిన సందర్భంగా తల్లి పేరు మీద ఒక చెట్టు నాటుదాం కార్యక్రమాన్ని ఆయన ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఐబి పండా, ప్రధానోపాధ్యాయురాలు రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్ కుమార్, ఆదనపు పరిపాలన అధికారిని సయ్యదా సుల్తానా, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






## ఆది కర్మయోగితో గిరిజనులకు మేలు

**మందస, సెప్టెంబరు 17(వార్త):** ఆది కర్మయోగి కార్యక్రమం ద్వారా గిరిజనులకు ఎంతో మేలు చేకూరుతుందని సీతంపేట ఐటీడీఏ ఏపీవో జి.చిన్నబాబు అన్నారు. బుధవారం ఆయన మందస మండలంలోని కుసుమాల పంచాయతీలోని బంసుగాం గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభలో గ్రామంలో ఉన్న సమస్యలపై అధ్యయనం చేసి గ్రామస్తుల కోరిక మేరకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సూచించారు. గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్యం అభివృద్ధికి గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ అన్నదొర, మందస ఎంపీడీవో వై.వెంకటరమణ, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వద్దు బ్రో పై అవగాహన




**నరసన్నపేట, సెప్టెంబరు 17(వార్త):** ఎస్పీ ఆదేశాల మేరకు డ్రగ్స్ వద్దు బ్రో పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని ఎస్సై 2 శంకర్రావు తెలిపారు. దీనిపై నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ పెద్దాడ లత ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో ఎక్కువగా యువత దీనిపై దృష్టి సారిస్తుందని, వీటి వాడకంతో జీవితాలు నాశనమవుతాయని చెప్పారు.


## జలుమూరు ఎంపీడీవోగా జె.చిన్నమ్మడు



**జలుమూరు, సెప్టెంబరు 17(వార్త):** జలుమూరు ఎంపీడీవోగా జె. చిన్నమ్ముడు నియతులయ్యారు. ఈమె గతంలో సారవకోట, కొత్తూరు మండలాల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్గా పనిచేసినట్లు సమాచారం. బుధవారం కార్యాలయంలో బాధ్యతలు చేపట్టరు. బాధ్యతలు స్వీకరించిన జే. చిన్నమ్మడును ఎంఈఓ బమ్మిడి మాధవరావు కలుసుకున్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లిన ఆయన ఎంపీడీవోను అభినందించారు. ఈ క్రమంలో మండలంలో నిర్వహిస్తున్న విద్య, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఎంపీడీవో మాట్లాడుతూ... విద్యాభివృద్ధికి తన వంతు సహకారాన్ని పూర్తిస్థాయిలో అందిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## గోపాలపెంట పాఠశాలను సందర్శించిన ఎంఈఓ

**నరసన్నపేట, సెప్టెంబరు 17(వార్త):** నరసన్నపేట గోపాలపేట ప్రాథమిక పాఠశాలను బుధవారం ఎంఈఓ ఉప్పాడ శాంతారావు సందర్శించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల స్కిల్స్ పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలు, సలహాలు చేశారు. ప్రతి విద్యార్థి తెలుగు, ఇంగ్లిష్ సబ్జెక్టుల్లో దస్తూరి బాగుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# సర్పంచులు, ఎంపీటీసీలకు సమాచారమివ్వడం లేదేం?

**-జి.సిగడాం మండల సర్వసభ్య సమావేశంలో అధికారులను నిలదీసిన సభ్యులు**



**జి.సిగడాం, సెప్టెంబరు 17(వార్త):** సమన్వయంతో సమస్యలు తీర్చాలని సభ్యులు సభ దృష్టికి తీసుకు వచ్చారు. బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మీసాల సత్యవతి అధ్యక్షతన, ఎంపీడీఒ జి.రామకృష్ణారావు ఆద్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు.రైతులకు సకాలంలో ఎరువులను అందించి ఆదుకోవాలని సర్పంచ్ బుడారి లక్ష్మణరావు, ఎంపీటీసీ సభ్యుడు పెద్ది శ్రీను, దారబోయిన రెయ్యమ్మ, బత్తుల స్వాతి అన్నారు. రైతులకు యూరియా ఎరువు అందించడంలో కూటమి ప్రభుత్వం ప్రభుత్వం,అధికారులు విఫలం చెందారని గ్రామాల్లో సర్పంచులకు,ఎంపీటీసీలకు ప్రతి విషయాన్ని తెలియజేయాలని లేకుంటే ఉన్నతాధికారులకు పిర్యాదు చేస్తామని మండల వ్యవసాయ శాఖ అదికారి బాబ్జిపై సభ్యులు మండిపడ్డారు.దీనిపై ఎఒ స్పందిస్తూ ఎరువులు కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎరువుల విషయంలో అందోళన చెందవలిసిన అవసరం లేదని బదులిచ్చారు. గ్రామాల్లో గల పలు రెవెన్యూ సమస్యలు పరిష్కారించాలని ఎంపీటీసీ సభ్యుడు కుమరాపు రమేష్ నాయుడు సభ దృష్టికి తీసువచ్చారు.ప్రతిసారి మండల సర్వసభ్య సమావేశానికి తహసీల్దార్ గైర్హాజరవుతున్నారని అటువంటిప్పుడు గ్రామాల్లో రెవెన్యూ సమస్యలు ఎవరికి మొరపెట్టుకోవాలని సభాధ్యక్షుల ముందు సభ్యులు మండిపడ్డారు. మండల అధికారులు ముఖ్యంగా గ్రామ సచివాలయ సిబ్బంది సంబదిత శాఖవారు ప్రజా ప్రతినిధులకు, ప్రజలచేత ఎన్నుకున్న తమకు గౌవరం ఇవ్వాలని ఏ విషయమైన తమ దృష్టిలో పెట్టాలిని సభదృష్టికి పలువురు సభ్యులు తీసువచ్చారు. ఈ సభా సమావేశంలో మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ కాయల రమణ, పీఎసీఎస్ చైర్మన్ బెవర జగన్నాధరావు, వైస్ ఎంపీపీ మీసాల సాద్వీమణీ, తోలేటి వెంకటరావు, తహసీల్దార్ ఎం.సరిత, ఏఈ లతాశ్రీ, కుసుమ, విద్యుత్ శాఖ ఏఈ దుర్గాప్రసాద్, ఎంఈఒ అరసాడ రవికుమార్, ఎపీఒ చోళ్ల సత్యనారాయణ, వైద్య అధికారి సుమబిందు, పశు వైద్యాదికారి ఉప్పాడ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు క్రీడలు అవసరం




**పలాస, సెప్టెంబరు 17(వార్త):** విద్యతోపాటు క్రీడలు అవసరం అని ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు అన్నారు. డివిజన్ స్థాయి క్రీడా ఎంపికలలో భాగంగా బుధవారం యోగ పోటీలు పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పి రవికుమార్ ప్రారంభించారు. అథ్లెటిక్స్ జడ్పీహెచ్ఎస్ కాశీబుగ్గలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్నం నాయుడు అధ్యక్షతన జరిగింది. సందర్భంగా వజ్జ బాబురావు మాట్లాడుతూ గెలుపు వాటములు సర్వసాధారణమని, వాటంతోనే గెలుపుకు పట్టుదల వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో , పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, ఎ.ఎమ్. సిచైర్మన్ మల్లా శ్రీనివాసరావు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి విఠల్, బడ్డ నాగరాజు, రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సాంకేతిక కమిటీ చైర్మన్ కె. హరిబాబు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు పి. తవిటయ్య , మొదటి జోన్ అధ్యక్ష కార్యదర్శులు కే పి రెడ్డి ,గజేంద్ర రావు, సిహెచ్ పద్మలోచన ఎస్. రామారావు , జి లోకేష్, జె. నారాయణ, స్థానిక వ్యాయామ ఉపాధ్యాయులు బి.రవికాంత్, వై కే హరినాథ్, టి .గణేష్ పాల్గొన్నారు.

# పలాసను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

**పలాస, సెప్టెంబరు 17(వార్త):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే సీ సీ రోడ్లకు మహర్దశ వచ్చిందని పలాస-కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు అన్నారు. బుధవారం 30వ వార్డు హడ్కో కాలనీలో జనరల్ ఫండ్ రూ.20 లక్షలతో సీసీ రోడ్డు, కాలువ పనులకు మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు, ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబురావు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి లోడగల కామేశ్వరావు, కౌన్సిలర్ డోక్కరి తులసి శంకర్ లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బళ్ళ గిరిబాబు మాట్లాడుతూ పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో వార్డులు అభివృద్ధికి కృషి చేస్తున్నామని, కూటమి హయాంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. మున్సిపాలిటీని ఆదర్శ మునిసిపాలిటీగా తీర్చిదిద్దెందుకు తన వంతు ప్రయత్నం చేయడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో సప్ప నవీన్, గాలి కృష్ణారావు, బడ్డ నాగరాజు, మల్ల శ్రీనివాసరావు, టంకాల రవిశంకర్, గుప్తా, డోక్కరి శంకర్, పైల చక్రధర్, కొవ్వూరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# మనబడి మన భవిష్యత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయండి



**గార, సెప్టెంబరు 17(వార్త):** గత ప్రభుత్వంలో అసంపూర్తిగా ఉన్న రెండో ఫేజ్ నాడు నేడు పాఠశాలలతో పాటుగా కొత్తగా ఎంపిక చేయబడ్డ మనబడి మన భవిష్యత్తు పథకం కింద చేపట్టిన పాఠశాల పనులు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చంధంగా అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయని గతంలో శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలంలో పాతర్లపల్లి ఘటన చూసిన తర్వాత అయినా సరే ఇటు అధికారుల నుంచి అటువైపు నుండి ప్రభుత్వం నుండి కనీస స్పందన లేకుండా ఉండడం సరికాదని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ప్రభుత్వాన్ని విమర్శించారు. నేడు ఆయన గార మండలంలో అంపోలు, శ్రీకూర్మం, మత్సలేశం,సెగిడి పేట,కొర్ని పాఠశాలలను సందర్శించి విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల శ్రీకూర్మం నందు ఉపాధ్యాయులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ తల్లికి వందనం పేరిట కార్పొరేట్ పాఠశాలకు ఊతమిస్తూ ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల కొరత పట్ల పట్టనట్లుండటం సరికాదని మనబడి మన భవిష్యత్తు పాఠశాలల ఖాతాలో ఉన్న నిధులు కూడా తీయనీయకుండా, పనులు చేయకుండా ప్రభుత్వమే మోకాలు అడ్డడం ఎంతవరకూ సమంజసమని ఇప్పటికైనా మనబడి మనభవిష్యత్ పనులను పూర్తి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే నూతన మూల్యాంకన విధానాన్ని పునర్ సమీక్షించాలని ఒకటి,రెండు తరగతులకు బబ్లింగ్ లేకుండా చూడాలని ఉన్నత పాఠశాలన్నింటికీ డేటా ఎంట్రీ ఆపరేటర్లను మంజూరు చేయాలని క్లస్టర్ స్థాయిలో పాఠశాలల ఆన్లైన్ పనులు పూర్తి చేయడానికి ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్ను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ, మండల నాయకులు ఎం.తేజ ప్రధానోపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ఘనంగా విశ్వకర్మ పూజ మహొత్సవం

**పలాస, సెప్టెంబరు 17(వార్త):** రెంటికోట పంచాయతీ లక్ష్మీనగర్ కాలనీలో బుధవారం మహారణ కులస్తుల అధ్యర్యంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా ఘనంగా పూజలు జరిగాయి. విగ్రహ ప్రతిష్ట మహెరీత్సవం మరియు కుంకుమ పూజలు నిర్వహించారు. మూడు రోజుల అనంతరం శుక్రవారం మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ మరియు సాయింత్రం విమర్జన కార్యక్రమం జరుగుతాయని పూజ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ మహరణ, సహదేవు మహరణ, మాధవ మహరణ, ఉదయనాద్ మహరణ, నరసింహ మహరణ, ప్రసాద్ మహరణ, ఉమాపతి మహరణ, శ్రీనివాస్ మహరణ, గోపాలకృష్ణ మహరణ, కామేష్ మహరణ, దుర్యోధన మహరణ, గజానన మహరణ, వెంకటరావు ఆచారి, సంతోష్ మహరణ, హిమాన్సు మహరణ, ప్రదీప్ మహరణ, బైరాగి బెహరా పాల్గొన్నారు.



# ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం



**పలాస, సెప్టెంబరు 17(వార్త):** శ్రీకాకుళ సాయుధ పోరాట యోధురాలు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కామ్రేడ్ పైలా చంద్రమ్మ 5వ వర్ధంతి సందర్భంగా కాశీబుగ్గ పీకేఆర్ కళ్యాణ మండపంలో సెప్టెంబరు 25వ తేదీన ఉదయం 10గంటలకు జరగనున్న స్మారక సభను విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్, సహాయ కార్యదర్శి వంకల మాధవరావు ప్రజలకు ఆదివారం పిలుపునిచ్చారు. కామ్రేడ్ చంద్రమ్మ చివరి వరకూ ప్రజల కోసం పని చేశారని తెలిపారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ప్రజా వ్యతిరేక విధానాలు కొనసాగుతున్నాయనీ ఈ విధానాలకు వ్యతిరేకంగా చంద్రమ్మ లాంటి అమరుల పోరాట స్ఫూర్తితో ప్రతిఘటనా పోరాటాలు సాగాలన్నారు. కార్యక్రమంలో పి డి యస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. వినోద్, పీవోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ, ఏఐకెయంఎస్ జిల్లా నాయకులు గొరకల బాలకృష్ణ, ఐఎఫ్టీయు జిల్లా నాయకులు జుత్తు వీరాస్వామి, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి మామిడి భీమారావు , అరుణోదయ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామారావు , సోమేశ్వరరావు , పలు ప్రజా సంఘాల నాయకులు వంకల పాపయ్య, రాపాక మాధవరావు, బర్ల గోపి, పోతనపల్లి మల్లేశ్వరరావు, జె. అప్పయ్య, గర్రం కామేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులు, బాలింతలపై ప్రత్యేక శ్రద్ధ తప్పనిసరి



**సారవకోట, సెప్టెంబరు 17(వార్త):** గర్భిణులు, బాలింతల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సారవకోట పీహెచ్సీ వైద్యులు సౌమ్య సూచించారు. బుధవారం సారవకోట మండలం అంగురు సచివాలయంలో 8వ రాష్ట్రీయ పోషణ మహాఉత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని గ్రామాల్లో అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర నాయకులు ధర్మాన తేజకుమార్ ఉన్నారు.

## నేడు మెగా మెడికల్ క్యాంప్

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 17(వార్త):** ఇచ్ఛాపురం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆదేశాల మేరకు స్వస్తి నారి స శక్తి పరివార్ అభియాన్ కింద ఉచితంగా మెగా హెల్త్ క్యాంపు 18న గురువారం నోడల్ ఆఫీసర్ డాక్టర్ కే.నీలిమ పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్టు సూపరెండేంట్ దేవేందర్ రెడ్డి చెప్పారు. ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## జగన్‌ని కలిసిన పిరియా దంపతులు



**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 17(వార్త):** జడ్పీ చైర్‌పర్సన్, ఇచ్ఛాపురం వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త పిరియా విజయ, మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్ దంపతులు బుధవారం తాడేపల్లిలో వైసీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గ సమస్యలపై కొద్దిసేపు చర్చించారు.

## రాజీవ్‌నగర్‌లో రహదారి పనుల ప్రారంభం



**నరసన్నపేట, సెప్టెంబరు 17(వార్త):** నరసన్నపేట పంచాయతీలోని రాజీవ్నగర్ కాలనీలో రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని సర్పంచ్ బూరెల్లి శంకర్రావు తెలిపారు. బుధవారం స్థానిక కాలనీలో రూ.5 లక్షల రూపాయల పంచాయతీ నిధులతో రహదారి నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఇప్పటికే పలు రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేశామని పేర్కొన్నారు. మరికొన్నింటిని త్వరలోనే నిర్మిస్తామని వివరించారు. మండల ఇంజినీర్ అధికారి నర్సింగరావు ఉన్నారు.

## తాతారావు, జయలక్ష్మి దంపతులకు సన్మానం



**మందస, సెప్టెంబరు 17(వార్త):** ఏపీ బీసీ వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన దాసరి తాతారావు, ఆయన సతీమణి, మాజీ ఎంపీపీ దంపతులను టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. పార్టీకి తాతారావు అందించిన సేవలు కొనియాడారు. అంకితభావంతో పని చేయడంతోనే తాతారావుకు పదవులు వచ్చాయన్నారు. ప్రతీ ఒక్కరికీ తాతారావు ఆదర్శమన్నారు. కార్యక్రమంలో లొహరి బంద పంచాయతీ కొత్తపేటకు చెందిన తెలుగుదేశం పార్టీ ధర్మాన తవిటయ్య, ఆడతాల సోమేశ్వరరావు, ధర్మాన దుర్యోధన, ఆడతాల జగన్నాయకులు, ఆడతాల సింహాచలం, తాళ్ల పాపారావు, ధర్మాన వీరాస్వామి, ఆడతాల ఈశ్వరరావు, తాళ్ల శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలి

**-ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గవ్వ భీమారావు**



**మందస, సెప్టెంబరు 17(వార్త):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి వెంటనే చొరవ చూపాలని ఏపీటీఎఫ్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మందస మండలంలోని మందస మోడల్ ప్రాథమిక పాఠశాలలో సమస్యల సేకరణ, సభ్యత్వ నమోదుతో మందస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులును ఉద్దేశించి మాట్లాడారు. నూతన ప్రభుత్వం ఏర్పడి 15నెలలు గడుస్తున్న ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కారానికి ఎటువంటి చొరవ చూపకపోగా, అసంబద్ధమైన యాప్ లతో ఉపాధ్యాయులను బోధనకు దూరం చేసే ప్రక్రియ కొనసాగడం చాలా బాధాకరమన్నారు. ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలనే ప్రధాన అజెండాతో రాష్ట్ర వ్యాప్తంగా ఏపీటీఎఫ్ చేపడుతున్న నిరసన వారం కార్యక్రమంలో భాగంగా, నేడు చివరి రోజు కార్యక్రమమైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఈమెయిల్ ద్వారా వినతులు పంపించాలని మందస మండలంలోని పట్టులోగాం, బుడంభో, మందస, చీపి, బొంధికారి, సింగుపురం, కొరడాబడి, గౌడ గురంటి, తాళ్లగురంటి, చిన్నకోష్ట, పెద్దకోష్ట పాఠశాలలను సందర్శించి ఆయా ఉపాధ్యాయులును కోరుతూ సంఘం సభ్యత్వ నమోదును చేపట్టారు. ప్రస్తుతం ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న సీఆర్టీలకు జీతాలు వెంటనే చెల్లించాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ అమలు, పెండింగ్ డీఏలు విడుదల, పీఆర్సీ కమిషన్ ఏర్పాటు తదితర సమస్యలు పరిష్కారానికి తగుచర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో భవిష్యత్ లో ఉద్యమం తీవ్రతరం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మందస అధ్యక్షుడు ఎస్.కిరణ్ కుమార్ ఇతర కార్యవర్గ సభ్యులు ఎన్.కరుణాకర్, డి.చంద్రశేఖర్, ఎన్.ఢిల్లేశ్వరరావు, కె.జగదీశ్వరరావు, బి.బైరాగి, ఎస్.ప్రసాదరావు, బి.రామారావు, ఎస్.కె.హమీద్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పిల్లలకు పౌష్టికాహారం అందించండి

**నరసన్నపేట, సెప్టెంబరు 17(వార్త):** ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పౌష్టిక ఆహారాన్ని అందించాలని ఐసీడీఎస్ పీఓ శోభారాణి తెలిపారు. బుధవారం పోషణ మహొత్సవ ప్రారంభ కార్యక్రమంలో భాగంగా నరసన్నపేట మండలం రావులవలసలో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు కూడా పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని తద్వారా మాత శిశు మరణాలు తగ్గించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 11 కిలోల గంజాయితో ఇద్దరు అరెస్టు



**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 17(వార్త):** స్థానిక రూరల్ పోలీసు స్టేషన్ పరిధి ఎం తోటూరు రైల్వే గేటు వద్ద 11.120 కీలో ల గంజాయి తరలిస్తున్న ఇద్దరిని ఎస్ ఐ శ్రీనివాసరావు అరెస్ట్ చేసినట్లు సి ఐ ఎం చిన్నం నాయుడు చెప్పారు.తమిళనాడు కి చెందిన కంద శివ ముత్తు కుమార్,కపిల్ దేవ్ మరియప్పన్ లు ఒడిశా కి చెందిన మనిక్ సబర్ వద్ద గంజాయి కొని తమిళనాడుకి తరలించేందుకు ప్రయత్నిస్తుండగా అరెస్ట్ చేసినట్లు తెలిపారు.


## పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ఉండాలి



**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 17(వార్త):** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హీ సేవ అనే కార్యక్రమం చేయుటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించిన నేపధ్యంలో పురపాలక సంఘం పరిధిలో మున్సిపల్ కమిషనర్ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పురుషోత్తపురం మున్సిపల్ హై స్కూల్ లో విద్యార్థులకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపైన పూర్తి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర సచివాలయ పారిశుధ్య మరియు పర్యావరణ కార్యదర్శులు, స్కూల్ ప్రధానోపాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తిమడాం పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

**జలుమూరు, సెప్టెంబరు 17(వార్త):** జలుమూరులోని సైరిగాం పీహెచ్సీ పరిధిలో తిమడాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వైద్యాధికారిణి హేమలత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. బుధవారం స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈ పరీక్షలు నిర్వహించామని ఆమె తెలిపారు. జిల్లా డీఎంహెచ్వో ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఇందులో సర్పంచ్ వెలమల సత్యవతి, ఎంపీటీసీ అసిరి నాయుడు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.




Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546